క్లుప్తంగా

విద్యార్థులకు 250 స్టీల్ కంచాల పంపిణీ



విద్యార్థులకు స్టీల్ కంచాలను అందిస్తున్న ఎంపీటీసీ రాజేష్

కె.కోటపాడు: చౌడువాడ హైస్కూల్‌లో విద్యార్థులకు 250 స్టీల్ కంచాలతోపాటు నాయీ బ్రాహ్మణులకు, పంచాయతీ స్వీపర్లకు బియ్యాన్ని ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్ పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్, కీర్తిశేషులు రాజి అప్పారావు జ్ఞాపకార్థం సోమవారం ఆయన కుమారుడు గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ రాజి శ్రీనివాసరావు వీటిని సమకూర్చారు. వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ దాట్ల తాతరాజు, డెయిరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్, కోమార ఎర్రునాయుడు పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో తెగుళ్లు నివారణ



బీజామృతంతో విత్తనశుద్ధి చేస్తున్న స్వాతి

రావికమతం: రైతులు విత్తనాలు వేసే ముందు బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని ప్రకృతి వ్యవసాయం ముఖ్య ట్రైనీ రామలక్ష్మి తెలిపారు. సోమవారం కొత్తకోట, దొండపూడి గ్రామాల్లో పలువురు రైతులకు బీజామృతం తయారీ గురించి అవగాహన కల్పించారు. 20 లీటర్ల నీటిలో 5 కేజీల పేడ, 5 లీటర్ల గోమూత్రం, పిడికెడు పుట్టమన్ను, 50 గ్రాముల సున్నం కలిపి తయారు చేయాలని వివరించారు. దీంతో విత్తన శుద్ధి చేయడం వల్ల భూమి నుంచి వచ్చే తెగుళ్లు పంటను ఆశించవన్నారు. పీఆర్పీ స్వాతి పాల్గొన్నారు.

ఐదేళ్లలోపు పిల్లలను బడిలో చేర్చాలి



మాట్లాడుతున్న హెచ్‌ఎం రాము

మాకవరపాలెం: ఐదేళ్లలోపు పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు వలంటీర్లు కృషి చేయాలని హెచ్‌ఎం కోసూరు రాము అన్నారు. తూటిపాల యూపీ పాఠశాలలో సోమవారం వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి మానేసిన, మైగ్రేటెడ్ పిల్లలు ఎవరైనా ఉంటే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. తామే ఇంటికి వచ్చి బడిలో చేర్పిస్తామన్నారు. బాల్య వివాహాలు జరగకుండా చూసే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

నర్సీపట్నం: రోటరీ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాలే మహేష్‌కుమార్, సెక్రటరీగా ఎల్లమిల్లి శ్రీనివాసరావు, కోశాధికారిగా జే.వి.రాజుకుమార్ ఎన్నికయ్యారు. వీరితో క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ పచ్చిగోళ్ల నారాయణరావు ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ ద్వారా సేవ కార్యక్రమాలను విస్తృతం చేస్తామని నూతన కార్యవర్గ ప్రతినిధులు తెలిపారు. మాజీ ప్రెసిడెంట్ అప్పలరాజు పాల్గొన్నారు.

20 మద్యం సీసాలు స్వాధీనం

మహిళపై కేసు నమోదు

రావికమతం: మట్టవానిపాలెంలోని పాన్‌షాప్‌లో మద్యం విక్రయిస్తున్నట్టు ముందస్తుగా అందిన సమాచారం మేరకు ఎస్‌ఐ ఉమామహేశ్వరరావు సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో 20 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. దుకాణ నిర్వాహకురాలు జామి ఈశ్వరమ్మపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

ప్రజల ముంగిటకే పాలన తెచ్చిన జగన్

ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం: ధర్మసాగరంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్



రావికమతం జగనన్న సురక్ష గ్రామ సభలో ధ్రువపత్రాలందిస్తున్న ఎంపీపీ పైల రాజు



కె.కోటపాడు: కొరువాడ జగన్నాథపురంలో ధ్రువపత్రాలను అందిస్తున్న అనురాధ, జగన్‌మోహన్



మాకవరపాలెం: పి.పి.అగ్రహారంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ సత్యనారాయణ, తదితరులు



గొలుగొండ: లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న జెడ్పీటీసీ గిరిబాబు



బుచ్చెయ్యపేట: వడ్డాదిలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీడీవో

నర్సీపట్నం: కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ముంగిటకే పాలన తీసుకువచ్చారని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మున్సిపాలిటీలోని పెదబొడ్డేపల్లి 15వ వార్డు, రూరల్ మండలం ధర్మసాగరం సచివాలయాల్లో సోమవారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. ఈ రెండు సచివాలయాల పరిధిలో 1,400 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆర్డీవో హెచ్.వి.జయరాం మాట్లాడుతూ క్షణాల్లో ధ్రువీకరణలు ఇస్తున్నామన్నారు. మున్సిపల్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, మున్సిపల్ కమిషనర్ కనకారావు, ధర్మసాగరంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, సర్పంచ్‌లు గొంప కన్నయ్యనాయుడు, నిద్దర లలిత, ఎంపీడీవో జయమాధవి, తహసీల్దార్ అన్నాజీరావు, సెక్రటరీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కె.కోటపాడు: జగనన్న సురక్షతో ప్రతి కుటుంబానికి మేలు కలుగుతుందని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ తెలిపారు. జగనన్న సురక్షలో భాగంగా కె.కోటపాడులో 407 మందికి, కొరువాడ జగన్నాథపురంలో 169 మంది లబ్ధిదారులకు ధ్రువపత్రాలను వీరి పంపిణీ చేశారు. తహసీల్దార్ జె.రమేష్‌బాబు, ఎంపీడీవో కె.శచీదేవి, ఈవోపీఆర్డీ ప్రసాద్, డీటీ డి.రమేష్, మండల సచివాలయాల కన్వీనర్ ఏటుకూరి రాజేష్, ఎంపీటీసీలు చీపురపల్లి అచ్చిబాబు, యడ్ల దేముళ్లు, డోకల అప్పలనాయుడు, కార్యదర్శి వి.ప్రసాద్ పాల్గొన్నారు.

మాకవరపాలెం: ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన ఎంపీడీవో అరుణశ్రీతో కలిసి పి.పి.అగ్రహారంలో 307 మందికి, జి.వెంకటాపురంలో 724 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందించారు. తహసీల్దార్ ప్రసాద్, ఈవోపీఆర్డీ సీతామహాలక్ష్మి, డీటీ శంకర్రావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, వైస్ ఎంపీపీ రాజారావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి నాగేశ్వరరావు, పార్టీ నేతలు పెట్ల భద్రాచలం, బొడ్డు గోవిందరావు పాల్గొన్నారు.

గొలుగొండ: జగనన్న సురక్షతో ప్రతి గ్రామంలో వందలాది మంది ప్రజలకు మేలు కలుగుతుందని జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు తెలిపారు. కొత్త ఎల్లవరం, కొంకసింగి పంచాయతీల్లో 1,467 మంది లబ్ధిదారులకు ఆయన ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఎంపీడీవో డేవిడ్‌రాజు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రావికమతం: గతంలో ఎన్నడూ ఇంతటి చక్కని కార్యక్రమాన్ని నిర్వహించలేదని ఎంపీపీ పైల రాజు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా రావికమతంలో 908 మందికి, కొత్తకోట-3లో 1,180 మందికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ముక్కా మహలక్ష్మినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ పాల్గొన్నారు. కొత్తకోటలో సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, డీసీఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ మాట్లాడారు. తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: మండలంలో జగనన్న సురక్ష గ్రామ సభల్లో ఒక్కరోజే 1,782 సర్టిఫికెట్లను అధికారులు పంపిణీ చేశారు. వడ్డాది మేజరు పంచాయతీ -2లో 830 మందికి, తైపురంలో 952 మందికి వీటిని జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సువర్ణరాజు అందజేశారు. సర్పంచ్‌లు కోరుకొండ కామలక్ష్మి సూరి అప్పారావు, ముచ్చకర్ల శ్రీను, ఈవో లవరాజు పాల్గొన్నారు.

చీడికాడ: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం చుక్కపల్లిలో పలు రకాల ధ్రువపత్రాలను ఎంపీపీ కురచా పంపిణీ చేశారు. జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం, సర్పంచ్ మజ్జి లక్ష్మణమ్మ, తహసీల్దార్ బి.వి.రాణి, ఎంపీడీవో జయప్రకాష్, మండల సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య, ఎంపీటీసీ సుంకర వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

చోడవరం: అర్హులందరికీ ప్రభుత్వ సేవలు అందించాలనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ తిరుమలరావు అన్నారు. పీఎస్‌పేట-4, రాయపురాజుపేట సచివాలయాల్లో ఆయన 1084 అర్జీలను పరిష్కరించారు. ఎంపీడీవో చైతన్య, ఎంపీపీ గాడి కాసు, ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు, మండల పరిషత్ సూపరింటెండెంట్ అమ్మాజీ, సర్పంచ్ బండి నూకాలమ్మ, వైస్ ఎంపీపీలు బైన కుమారిఈశ్వరరావు, జగ్గారావు, ఎంపీటీసీ పుట్రేటి శ్యామ్‌ప్రసాద్, యడ్ల లక్ష్మి, హార్టింజ్ గెస్ట్ హౌస్ చైర్మన్ దండుపాటి సన్యాసిరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి దండుపాటి వెంకట్రావు, బొడ్డేడ సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు డి. వెంకట్రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నారాయణరావు పాల్గొన్నారు.

దేవరాపల్లి: జగనన్న సురక్షతో గ్రామాల్లోనే ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి అన్నారు. సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, వైస్ ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి అధ్యక్షతన ఏ.కొత్తపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో 1,144 రకాల సేవలను అందించారు. వీటిలో 410 మందికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను ఎంపీపీ రాజేశ్వరీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరెబాబురావు పంపిణీ చేశారు. జేసీఎస్ మండల కన్వీనర్ కె.వి.రమణ పాల్గొన్నారు. ముషిడిపల్లిలో సర్పంచ్ మతల దేముడమ్మ అధ్యక్షతన జరిగిన సురక్ష క్యాంప్‌లు కె.ఎం.పాలెం సర్పంచ్ గంధం రామకృష్ణ, ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని పాల్గొన్నారు.



చోడవరం-4లో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



దేవరాపల్లి: ఏ. కొత్తపల్లిలో ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎంపీపీ రాజేశ్వరి, బాబూరావు



చీడికాడ: లబ్ధిదారుకు ధ్రువపత్రం అందిస్తున్న ఎంపీపీ జయమ్మ

పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలపై వలంటీర్ల నిరసన



వడ్డాదిలో ప్లకార్డులతో నిరసనకు దిగిన వలంటీర్లు

బుచ్చెయ్యపేట: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా ఉంటూ పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న తమపై జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై వలంటీర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వడ్డాది మేజర్ పంచాయతీలో నిరసనకు దిగారు. గ్రామ సచివాలయం నుంచి బీఎస్ రోడ్డు వరకు ప్లకార్డులతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ఇంటింటికీ వెళ్లి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమేగాక కరోనా వంటి విపత్కర పరిస్థితిలో ప్రాణాలకు తెగించి సేవలందించిన తమను నిందించడం దారుణమన్నారు. వెంటనే ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

‘గడపగడప’కూ సంక్షేమ పథకాలు

- మున్సిపల్ 2వ వార్డులో ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ రెండో వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లిన ఆయనకు అపూర్వ ఆదరణ లభించింది. నాలుగేళ్ల కాలంలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధి గురించి వివరించి బుక్‌లెట్‌లు అందజేశారు. వార్డులో పలు చోట్ల ఎమ్మెల్యే మొక్కలు నాటారు. రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి వార్డుకు రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి అందరి సహకారం అందించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కనకారావు, తహసీల్దార్ అన్నాజీరావు, వార్డు కౌన్సిలర్ సిరసపల్లి నాని, పార్టీ పట్టణాధ్యక్షుడు ఏకా శివ, మహిళా అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ అర్జున్, కోఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, యూత్ అధ్యక్షుడు ధనిమిరెడ్డి ప్రసాద్, నాయకులు యాదిగిరి శేషు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులిస్తాం

- వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి



ఖాళీ స్థలాలను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ రామకృష

నర్సీపట్నం: ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి తెలిపారు. వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణతో కలిసి మున్సిపాలిటీల్లోని పలు వార్డుల్లో ఆమె పర్యటించారు. బ్యాంక్ కాలనీలోని మురుగుతో దర్శనమిస్తున్న ఖాళీ స్థలాలను పరిశీలించారు. వార్డులో ప్రతి రోజు పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఖాళీ స్థలాలకు చెందిన వ్యక్తులు మురుగు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో వార్డులు పరిశుభ్రంగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, కోఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా ఉన్నారు.

రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు విస్తరణ, సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి

దేవరాపల్లి: డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక చొరవతో మండలంలో అధ్వాన రోడ్లకు మహర్దశ పట్టిందని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి తెలిపారు. దేవరాపల్లిలో శారదానది నుంచి నాలుగు రోడ్లు కూడలి వరకు రోడ్డు విస్తరణలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ పనులకు రూ.50 లక్షలు మంజూరు చేసిన డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టరు వరదపురెడ్డి సింహాచలంనాయుడు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ కె.వి.రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు వరదపురెడ్డి లలితానాయుడు, గాలి సూర్యలక్ష్మి, గౌరుపోటు రమాదేవి, వాలేటి నాగరాజు, సబ్బవరపు మాలిబాబు, సోమిరెడ్డి పేరునాయుడు, ఆతవ మహేష్, వరదపురెడ్డి రమేష్, తోట అచ్చిబాబు, పంచాయితీ సెక్రటరీలు ఎస్.శ్రీనివాసరావు, రత్నం, పీఆర్ వర్క్ఇన్‌స్పెక్టర్ ఎస్.సత్యమూర్తి పాల్గొన్నారు.

ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు

‘గడపగడపకు’లో డిప్యూటీ సీఎం బూడి



కింతలి వల్లాపురంలో రైతు ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం బూడి



కింతలిలో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల రూరల్: ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని కింతలి, కింతలి వల్లాపురం, శివారు శరభన్నపాలెం, పి.గదబవీధి, వెలంపాడు గ్రామాల్లో సోమవారం ఉదయం 6 నుంచి సాయంత్రం 7 గంటలు వరకు మండుటెండ, జోరువాన లెక్క చేయకుండా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అధికారులతో కలిసి ఆయన ఇంటింటికీ తిరిగారు. సంక్షేమ లబ్ధిని వివరించి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక పీహెచ్‌సీని పరిశీలించి మెరుగైన వైద్యం అందిలన్నారు. నిరుపేదరాలైన కాశీ గణేష్‌రామలక్ష్మికి ఆర్థిక సాయం చేశారు. నాడు - నేడు నుంచి రూ.10 లక్షలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కింతలిలో ఇంటింటి కుళాయిల ఏర్పాటుకు జలజీవన్ మిషన్ నుంచి రూ.80 లక్షలు, కింతలి వల్లాపురం పంచాయతీకి రూ.1.63 కోట్లు, రెండు పంచాయతీలకు 236 జగన్న ఇళ్లు మంజూరు చేశారు. కింతలి వల్లాపురం పంచాయతీలో 3,115 మంది లబ్ధిదారులుకు రూ.8.99 కోట్లు, కింతలి పంచాయతీలో రూ.7.50 కోట్ల సంక్షేమ లబ్ధి అందిందన్నారు. రూ.85 లక్షలతో నిర్మించిన పి.గడబూరు రోడ్డును ప్రారంభించారు. శరభన్నపాలెంలో 40 మంది గిరిజనులు డి.ఫారం పట్టాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీలను పరిశీలించారు. జెడ్పీ హైస్కూల్‌లో రూ.59 లక్షలతో నాడు - నేడు పనులతోపాటు కింతలి వల్లాపురంలో దేవి మోదమాంబ రైతు ఉత్పత్తిదార్ల కంపెనీని ప్రారంభించారు. ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, మండల ఉద్యానవన శాఖాధికారి వి. భానుపుష్పలీలావతి, మండల సచివాలయ కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, కింతలి, కింతలి వల్లాపురం సర్పంచ్‌లు మైచర్ల భవానీ, తాళ్లపురెడ్డి రాంబాయి, ఎంపీటీసీ మైచర్ల సన్యాసిరావు, బగుడు వరహాలమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు తాళ్లపురెడ్డి రాంబాబు, జామి చిన్న, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు తాళ్లపురెడ్డి సోమన్నదొర, మైచర్ల సత్యం నాయుడు, వేచలపు సహదేవుడు, పెదపూడి చిన్నారావు, శేమంతులు రాము, నాయిన ధన, పి.భీమరాజు, గొల్లవిల్లి రాజేష్, పడాల అప్పలనాయుడు, కోరుకొండ చెల్లంనాయుడు పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ

దేవరాపల్లి: డెంగ్యూ వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వైద్యాధికారి ఎస్. లలిత కోరారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరాపల్లిలో వైద్య సిబ్బందితో కలిసి ఆమె అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిల్వ నీటిలో లార్వా వృద్ధి చెందే అవకాశం ఉన్నందున ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని ప్రజలకు సూచించారు. సీహెచ్‌వో పి. ప్రసాదరావు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్బీకేల్లో 108 టన్నుల యూరియా సిద్ధం



ఏ. కొత్తపల్లి ఆర్బీకేలో యూరియా బస్తాలను పరిశీలిస్తున్న ఏవో కాంతమ్మ

దేవరాపల్లి: రైతు భరోసా కేంద్రాల్లో యూరియా సిద్ధంగా ఉందని ఏవో వై. కాంతమ్మ తెలిపారు. పలు గ్రామాల్లో యూరియా నిల్వలను ఆమె సోమవారం పరిశీలించారు. బోయిలకింతాడ, వేచలం, ఏ. కొత్తపల్లి, మారేపల్లి, గరిశింగి, దేవరాపల్లి, వాకపల్లి, నాగయ్యపేట, పెదనందిపల్లి గ్రామాల్లో ప్రస్తుతం 108 టన్నులు యూరియా ఉందన్నారు. మిగిలిన ఆర్బీకేల్లోకి రెండు రోజుల్లో యూరియా అందుబాటులోకి వస్తుందన్నారు. మండలంలో ఖరీఫ్‌కు 800 టన్నులు అవసరమని ప్రతిపాదించామన్నారు. మండల వ్యవసాయ విస్తరణాధికారి ఎస్. కిరణ్‌కుమార్, ఆర్బీకే ఇన్‌చార్జి దివ్య ఉన్నారు.

మహిళా వలంటీర్‌పై కక్షతోనే పార్టీకి దూరం



మాట్లాడుతున్న సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నేతలు

గొలుగొండ: బాధ్యతగా గ్రామంలో ప్రజలకు సేవలందిస్తున్న మహిళా వలంటీర్‌ను తొలగించలేదని కక్షతో గ్రామానికి చెందిన వరహాలబాబు పార్టీకి దూరమయ్యాడని నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘురాం తెలిపారు. గ్రామంలో సోమవారం ఆయన మాట్లాడుతూ బాధ్యతగా పనిచేస్తున్న మహిళా వలంటీర్‌ను తొలగించాలని వరహాలబాబు గతేడాది నుంచి ఒత్తిడి చేస్తున్నాడని వాపోయారు. ప్రజల నుంచి ఎటువంటి ఇబ్బందులు లేని ఆమె తొలగించడం సమంజసం కాదని సర్దిచెప్పానన్నారు. ఈ కారణం వదిలేసి సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకుల పనితీరు బాగోలేక పార్టీకి దూరమయ్యాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామంలో తమ పార్టీకి ఎటువంటి ఢోకా లేదని, వచ్చే ఎన్నికల్లోనూ గతంలో కంటే ఎక్కువ మెజార్టీ తీసుకువస్తామని తెలిపారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు వాసం లోవనారాయణ, ఉప సర్పంచ్ సుబ్రహ్మణ్యం, స్కూల్ కమిటీ చైర్మన్ లోవరాజు, వలంటీరు బుజ్జి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అప్పలనాయుడు మృతికి సంతాపం

బుచ్చెయ్యపేట: దిబ్బిడి మాజీ ఎంపీటీసీ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకు డు జెర్రిపోతుల అప్పల నాయుడు(64) గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న విప్ కరణం ధర్మశ్రీ అమరావతి నుంచి ఫోన్‌లో పరామర్శించారు. పార్టీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ గొంపా చినబాబు, సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం, మాజీ సర్పంచ్ గొంపా అప్పారావు బాధిత కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో ఎంతో మేలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గొలుగొండ: ప్రకృతి వ్యవసాయం కార్యక్రమంలో భాగంగా గుండిపాలలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ రైతులతో డీపీఎంయూ అధికారి అనిత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ విధానం వల్ల పంట దిగుబడులు, నాణ్యత పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

నేలబావి కప్పివేయడంపై ఆందోళన

బుచ్చెయ్యపేట: నేతవానిపాలెంలో నేలబావిని గ్రామానికి చెందిన వెంకటేశ్వరరాజు కప్పివేశారని, తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఎంపీడీవో సువర్ణరాజుకు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంకటేశ్వరరాజును వివరణ కోరగా తమ జిరాయితీ భూమిలో పూర్వీకులు సొంతంగా నేలబావి తవ్వించారని, గ్రామంలో గొడవలు పడి ఆవేశంతో ఇందులో దూకేస్తామని వస్తున్నారని, నాలుగేళ్లగా నిరుపయోగంగా మారి, దుర్వాసన రావడంతో కప్పేశామన్నారు.

నూకాలమ్మ ఆలయ భూమి వేలం ఖరారు

నాతవరం: స్థానిక నూకాలమ్మ తల్లి ఆలయానికి చెందిన భూమి కౌలుకు వేలం పాట ఖరారైందని దేవదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి బాబూరావు తెలిపారు. స్థానిక రాయాలయం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి వెంకటరమణ, గ్రామ పెద్దల సమక్షంలో ఈ వేలం పాట నిర్వహించామన్నారు. గతంలో పలుమార్లు వాయిదాలు పడిన వేలం పాటకు ఈ దఫా స్పందన వచ్చిందన్నారు. సర్వే నంబరు 126లో 8 ఎకరాల 10 సెంట్లు, సర్వే నంబరు 128లో 4 ఎకరాల 99 సెంట్లు విస్తీర్ణం కలిగిన భూమిలో వరి సాగు చేయడానికి ఏడాది కౌలు నిమిత్తం రూ.70 వేలకు ఇదే గ్రామానికి చెందిన గవిరెడ్డి మాదయ్యనాయుడు అధిక మొత్తానికి పాటడంతో ఆయనకే ఖరారు చేశామన్నారు. సూపర్‌వైజరు శ్రీనివాసరావు, సిబ్బంది రామకృష్ణ పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత ఉద్యోగావకాశాలు



విద్యార్థులను సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

రోలుగుంట: చదువుతోనే ఉన్నత ఉద్యోగావకాశాలను పొందడం సాధ్యమని ఎంపీపీ శ్రీనివాసరావు అన్నారు. కంచుగుమ్మల ఎంపీపీ పాఠశాలలో ఇటీవల పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులు బొబ్బిలి రాజ్యలక్ష్మి, వడ్డాది జయంతి ఆణిముత్యాలు అవార్డులకు ఎంపికయ్యారు. సోమవారం వీరిని ఘనంగా సన్మానించి అభినందించారు. హెచ్‌ఎం నాయుడుబాబు, జగ్గారావు, సర్పంచ్ బండారు శ్రీనివాసరావు, ఎంపీటీసీ వడ్డాది సతీష్ పాల్గొన్నారు.